01ATP06F_01ATP06F.qxd 06-05-2024 PM 11:13 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 07 మే 2024 | పేజీలు : 04


# రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలివి..!

- ఎమ్మెల్యే పాత్ర పోషించడంలో కేశవ్ ఘోరంగా విఫలమయ్యారు
- మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి
- ప్రచారంలో పాల్గొన్న జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



రోడ్ షోలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త**

ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని ప్రతిఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం ఆయన తన సొంత పంచాయతీ రాకెట్ల, రాకెట్ల తండాల్లో రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించగా జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, సోదరుడు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. తొలుత స్థానిక సుంకలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రోడ్ షో నిర్వహించి ప్రజలకు అభివాదం చేస్తూ 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించగా పలువురు గజ మాలలతో సత్కరించగా ప్రజల్లో అపూర్వ స్పందన కనిపించింది. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మోసకారి చంద్రబాబు కావాలో..మాట ఇస్తే మడమ తిప్పని జగన్మోహన్‌రెడ్డి కావాలో నిర్ణయించుకోవాలన్నారు. నిండు మనసుతో తనను ఆదరిస్తే రాకెట్ల పంచాయతీను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఆమిద్యాల-రాకెట్ల లిఫ్టుకు శాఖాపరమైన అన్ని అనుమతులు వచ్చాయని ఎన్నికల తరువాత పనులు ప్రారంభమవుతాయన్నారు. హంద్రీనీవాపై నిర్మించే ఈ లిఫ్టు ద్వారా ఆమిద్యాల, రాకెట్ల, కౌకుంట్ల ప్రాంతాలు సస్యశామలం అవుతాయన్నారు. లిఫ్టుకు భూములిచ్చిన రైతులకు ఎన్నికల తరువాత వారి ఖాతాల్లో డబ్బు జమ అవుతుందన్నారు. రాకెట్లకు వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు 31.80 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. కేవలం ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా రైతులకు 5.74 కోట్లు వచ్చాయని పింఛన్ల ద్వారా 9 కోట్లు అందించామన్నారు. సీయం జగన్మోహన్‌రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తూ వారి ఖాతాల్లోకి వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా 2.80 లక్షల కోట్లు జమ చేశారన్నారు. మేనిఫేస్టోలోని అంశాలను వివరించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కేశవ్‌పై విమర్శలు గుప్పిస్తూ ఆయన ఎమ్మెల్యే పాత్ర పోషించలేదని ఎద్దేవా చేశారు. ఓట్లు వేసిన ప్రజల బాగోగులు పట్టించుకోకుండా హైదరాబాద్, విజయవాడకే పరిమితమయ్యారన్నారు. అలాంటి వ్యక్తికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా శంకర్‌నారాయణకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులు, గ్రామ సర్పంచ్ డి.శివమ్మ, మాజీ సర్పంచ్ యం.అశోక్‌కుమార్, నాయకులు దయ్యాల నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి బదిలీ



డిఐజి అమ్మిరెడ్డి

**అనంతపురం, మే 6 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి బదిలీ చేస్తూ సోమవారం సిఈసీ ఆదేశాలు జారీ చేసింది. డిఐజి వైసిపి ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తారని ప్రతిపక్షాలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అందులో భాగంగా డిఐజిని ఎన్నికల కమిషన్ బదిలీ చేయడం జరిగింది. డిఐజి వెంటనే ఎన్నికల విధుల నుంచి తప్పించాలని సిఈసీ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. వెంటనే కిందిస్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా ఎస్పీకి బాధ్యతలు అప్పగించి డిఐజి తన బాధ్యత నుంచి రిలీవ్ అయినట్లు సమాచారం.

# ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

- ప్రెస్‌మీట్‌లో జిల్లా కల్టెర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, మే 6 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం పోస్టల్ బ్యాలెట్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిపిఆ ప్రభాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 3 నుండి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను మొదలు పెట్టడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద షామియానాలు, కుర్చీలను, తాగునీటిని ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల విధుల్లో వున్న 26,150 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, 10,499 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. 40.15 శాతం ఇప్పటి వరకు నమోదైందన్నారు. ఇతర జిల్లాలకు సంబంధించి 667 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. హోమ్ ఓటింగ్‌కు సంబంధించి 85 సంవత్సరాలు పైబడిన వారు 618, పిడబ్ల్యుడి ఓట్లు 629 మంది కలిపి 1247 మంది దరఖాస్తు చేసుకోగా ఆదివారం నాటికి మొత్తం 296 మంది ఓటును సద్వినియోగం చేసుకున్నారన్నారు. సర్వీస్ ఓటర్లకు సంబంధించి 2081 మంది పోస్టల్ బ్యాలెట్ ఇష్యూ చేసి పంపించడం జరిగిందన్నారు. ఎన్నికల పోలింగ్ రోజు, కౌంటింగ్ కోసం ఎలక్షన్ కమీషన్ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారికి ఆథరైజేషన్ లెటర్ ఇస్తారని, అది చీఫ్ ఎలక్టోరల్ అధికరి ఇస్తారని, ఇప్పుడు జిల్లా ఎన్నికల అధికారికి అధికారాన్ని డెలిగేట్ చేశారన్నారు. రెండు రకాల ఆథరైజేషన్లు వుంటాయని, ఒకటి పోలింగ్ రోజు నాటికి, రెండవది కౌంటింగ్ రోజు నాటికి వుంటాయని, ఆథరైజేషన్ లెటర్లు ఎన్నికల కమీషన్ నుండి తమకు రావడం జరిగిందని, ఇక్కడ ప్రక్రియ పూర్తి చేశామని, డిఐపిఆర్ఒ 254 ఆథరైజేషన్ లెటర్లను ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడయా వారికి అందిస్తారన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఎలాంటి ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ చేయడానికి వీలులేదని, ఓటింగ్ కంపార్ట్మెంట్ వద్దకు వెళ్లడానికి అవకాశం లేదన్నారు. పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లేటప్పుడు అక్కడ వున్న ప్రసైడింగ్ ఆఫీసర్, పోలీసు అధికారి, రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఎన్నికల విధుల్లో వున్న అధికారులతో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారు సహకారం అందించాలని కోరారు. ఐడి కార్డులు అందరూ తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలన్నారు. జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని పోలింగ్ రోజు మీడియా, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను 15 నిమిషాల్లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# ఒక్కసారి ఓటు వేసి తప్పు చేశారు.. మళ్లీ ఆ తప్పు చేయవద్దు..

- మాజీ మంత్రి పరిటాల సునీత - మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి పిలుపు - ఆత్మకూరు మండలంలో సుడిగాలి పర్యటన



పరిటాల రవీంద్ర ఫోటోను నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం, మే 6 ప్రభాతవార్త బ్యూరో**

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తన సొంత మండలానికి కూడా ఏమి చేయలేని అసమర్ధుడని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి సొంత మండలం ఆత్మకూరులో భారీ జన స్పందన మధ్య పరిటాల సునీత ప్రచారం సాగింది. మండల పరిధిలోని బి.యాలేరు, వందిగుంబ్బ, వందిగుంబ్బ తండా, రంగం పేట, సనప, వేపచెర్ల, గేవ తండా, వేపచెర్ల దిగువతండా తదితర ప్రాంతాల్లో సోమవారం హిందూపురం లోక్ సభ టిడిపి అభ్యర్థి పార్థసారధితో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పరిటాల సునీతకు పూల వర్షం కురిపిస్తూ, గజమాలతో స్వాగతం పలికారు. ఆమె రోడ్‌షోల తోపాటు ఇంటింటికీ వెళ్తూ ప్రచారం నిర్వహించారు. కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మ ఆజీ మంత్రిపరిటాల సునీత మాట్లాడుతూ.. ఆత్మకూరు మండలానికి గతంలో తాను ఎంతో అభివృద్ధి చేశానన్నారు. ఒక అసమర్థున్ని, అవినీతి పరున్ని, దౌర్జన్య పరున్ని మీరు ఎన్నుకున్నారన్నారు. అందుకే ఐదేళ్లు ప్రజలకు కష్టాలు ఎదురయ్యాయన్నారు. ఈ ఐదేళ్లలో చెరువులకు నీరు ఎందుకు ఇవ్వలేదో, రిజర్వాయర్లు ఎందుకు పూర్తి కాలేదో సమాధానాలు చెప్పేధైర్యంఉందా అని నిలదీశారు. పైగా అన్ని చెరువులు నింపానని గొప్పలు చెప్పుకుంటారన్నారు. అభివృద్ధి చేయకపోగా, ఇష్టానుసారం భూదోపిడిలు, మట్టి మాఫియాలకు తెరలేపారన్నారు. ఇలాంటి వ్యక్తిని శాశ్వతంగా ఇంట్లోనే కూర్చెపెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. మరోవైపు ఎంపి అభ్యర్థి పార్థసారధి జగన్ సర్కార్‌తోపాటు ఎమ్మెల్యే ప్రకాస్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. ఐదేళ్లపాటు సునీత మంత్రిగా ఉండి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి గెలుపు ఎంతో అవసరమని అన్నారు.

# పారదర్శక ఎన్నికలతో బావితరాలకు మంచి సమాజం అందించాలి

- ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా





ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు , ఎన్నికల ప్రజెంటేషన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, మే 06, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఎన్నికల ప్రక్రియను ఉన్నతమైన బాధ్యతగా భావించి పారదర్శక ఎన్నికలు నిర్వహించడం ద్వారా భావితరాలకు మంచి సమాజం అందించాలని శ్రీసత్యసాయి జిల్లా ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు సాధారణ ఎన్నికలు -2024 సంసిద్ధతపై జిల్లా ఎన్నికల సాధారణ, పోలీస్, ఎన్నికల వ్యయ పరిశీలకులు అన్బుకుమార్, దీపక్‌రామచంద్ర తివారి, వి.నాయక్, అమిత్‌కుమార్, ఇమ్నాలెన్నా, అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, అడిషనల్ ఎస్‌పి ఎన్.విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్‌మిశ్రా మాట్లాడుతూ, సాధారణ ఎన్నికలకు సంబంధించి సంసిద్ధతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికలనుసజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని పలుసూచనలు అందజేశారు. అన్ని పోలింగ్ స్టేషన్ల యందు 100% వెబ్ కాస్టింగ్ చేపట్టాలని, పోలింగ్ కేంద్రాల వద్ద కఠినంగా వ్యవహరించాలని, రౌడీషీటర్లు, గొడవలకు దిగేవారిపై పూర్తి నిఘా వేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లాఅండ్‌ఆర్డర్‌ను దగ్గర నుండి పర్యవేక్షణ చేసి ఎక్కడా అక్రమ డబ్బు, మద్యం, రవాణా జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, అధికారులు, పోలీసులు వారి బాధ్యతలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల కోసం అత్యంత పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ, జిల్లాలో ఒక పార్లమెంట్, 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 16,56,775 మంది ఓటర్లు ఉన్నారని, పిడబ్ల్యూడి ఓటర్లు 22,314 మంది, 85 సంవత్సరాల వయస్సు పైబడిన వారు 8372, ఎన్‌ఆర్‌ఐలు 20 మంది ఉన్నారన్నారు. ఎన్నికల కోసం 1852 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, 7 మంది రిటర్నింగ్ అధికారులు, పిఓలు 2019, ఎపిఓలు 2019 , ఓపిఓలు 8073 మంది, మైక్రో అబ్జర్వర్లు 420 మంది మిగతా 4 లో...

# అత్యధిక మెజార్టీతో వీరాను గెలిపించండి

- కార్యకర్తల సమావేశంలో తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి - కలిసి కట్టుగా పనిచేద్దాం..జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందాం - ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డిలు

**యల్లనూరు, మే 6 ప్రభాతవార్త**

కలిసి కట్టుగా పనిచేసి శింగనమల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ప్రభత్వ విద్య సలహాదారు ఆలూరు సంబశివారెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పని చేసి రానున్న ఎన్నికల్లో మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని యల్లనూరు, తిమ్మంపల్లి, కొడవండ్లపల్లి గ్రామాల్లో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారంతో పాటు మండల కేంద్రంలో రోడ్‌షో పార్టీ శ్రేణులతో కలిసి వీరాంజనేయులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి శింగనమల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై వుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కిరణ్‌కుమార్, సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు నాగార్జునరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రవి, కేశవరెడ్డి, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేసిన జెసి అస్మిత్‌రెడ్డి, జెసి పవన్‌రెడ్డి





ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెసి పవన్‌రెడ్డి, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జెసి అస్మిత్‌రెడ్డి

**అనంతపురం, మే 6 ప్రభాతవార్తబ్యూరో**

తాడిపత్రి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం వేగవంతం చేశారు. జెసి అస్మిత్‌రెడ్డి విజయం కోసం తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, అనంతపురం పార్లమెంట్ టిడిపినేత పవన్‌రెడ్డికూడా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంచేశారు. టిడిపత్రి నియోజకవర్గంలో టిడిపిజెండా ఎగురవేయడమే లక్ష్యం గాముందుకుసాగుతున్నారు.సోమవారం తాడిపత్రిలో రెడ్డివారి పాలెం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డి కూటమి సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మేనిఫెస్టో సూపర్‌సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. రెడ్డి వారి పాలెంలో ప్రతి ఇంటివద్దకువెళ్లి యోగక్షేమాలను తెలుసుకుంటున్నారు. ఈఎన్నికల్లో సైకిల్‌గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరుతున్నారు. జెసిఅస్మిత్‌రెడ్డితోపాటు కూటమినాయకులు జనసేనఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులుఅంకాల్‌రెడ్డి, నాయకులుగంగాధర్,టిడిపి,బిజెపి, జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంచి ధర పలుకుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటు..!

- ఒక్కో ఓటుకు రూ.3వేల నుంచి రూ.5వేల వరకు ధర - డబ్బు తీసుకొని కొందరు..తీసుకోకుండా మరికొందరు - ఓటు హక్కు వినియోగానికి బారులు తీరుతున్న ఓటర్లు



ఒక పోలింగ్ కేంద్రంవద్ద బారులు తీరిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికలు-2024లో పోస్టల్ బ్యాలెట్ ఓటు మంచి ధర పలుకుతోంది. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగ, ఉపాధ్యాయులు, ఇతరులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికిగాను కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ఓటు సదుపాయం కల్పించిన విషయం తెలిసిందే. పోస్టల్ బ్యాలెట్ ఓటు పొందిన వారు తమ ఓటును ఈనెల 10వ తేదీలోగా వినియోగించుకునే అవకాశం కల్పించారు. అయితే పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను రెండు ప్రధాన రాజకీయ పార్టీలు గాళం వేస్తున్నాయి. డబ్బు తీసుకునే వారికి ఒక్కోఓటుకు 3వేల నుంచి 5వేల రూపాయల వరకు ఇచ్చి తమ పార్టీలకు ఓటు వేయించుకుంటున్నారు. ఈ తతంగం అంతా బహిరంగానే జరుగుతుండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల పోలింగ్ ఈనెల 3వ తేదీ నుంచే ప్రారంభంకాగా డబ్బుకు ఆశపడే అనేకమంది ఓటర్లు ఏ పార్టీ డబ్బులు ఎక్కువిస్తే ఆ పార్టీకు ఓటు వేద్దామని వేచి చూస్తూ ఆలస్యంగా ఓటు హక్కును వినియోగించుకొంటుండటం మరో విశేషంగా చెప్పాలి. కొందరు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు మా ఓటు మీకే వేస్తామని రెండు ప్రధాన పార్టీలనుండి కూడా డబ్బులు తీసుకోవడం కనిపించింది. అనేకమంది డబ్బు తీసుకోకుండా పారదర్శకంగా ఓటు హక్కును వినియోగించుకొంటున్నారు. కాగా డబ్బు తీసుకొని తమ పార్టీకే ఓటు వేసినట్లు తమకు రుజువు చూపాలని ఒక పార్టీ చెప్పిన క్రమంలో ఒక ఓటరు తన మొబైల్ ఫోన్‌లో రెండు రోజుల క్రితం సదరు పార్టీకు ఓటు వేసినట్లు ఫోటో తీసుకొని వచ్చి బయటకు చూపించిన ఘటన వైరల్‌గా మారింది. దీంతో గత రెండు రోజుల నుండి పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లను తీసుకెళ్లడాన్ని అధికారులు నిషేదించారు.

ఇది వరకు జరిగిన సాధారణ ఎన్నికల్లో ఓటర్లకే పోస్టల్ బ్యాలెట్‌నే చేతికిచ్చేవారు. దీంతో అనేకమంది రాజకీయ పార్టీలతో డబ్బులు తీసుకని తమ ఓటరు స్లిప్పును వారికి చూపించి వారి ముందే ఓటువేసి సదరు కవర్‌ను సైతం రాజకీయ పార్టీలకు అందించిన దాఖలాలు అనేకం. అయితే వాటన్నింటికీ చెక్ పెట్టాలని ఈసారి ఈసీ పోస్టల్ బ్యాలెట్‌ను ఓటరు చేతికిచ్చేపద్ధతికి స్వస్తి పలికింది. అయితే ప్రలోభాలు, ఓట్ల కొనగోలును మాత్రం నియంత్రించలేక పోయిందని చెప్పాలి. చదువుకున్నవారు, ఉద్యోగ, ఉపాధ్యాయ తదితర వృత్తుల్లో ఉన్నవారు సైతం పారదర్శకంగా ఓటు వేయకుండా ఓటును అంగట్లో సరుకులు పెట్టినట్లు పెట్టి ఎవరు ఎక్కువ ధర ఇస్తే వారికే ఓటు వేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించుకోవాలి. మరికొందరు మేధావులు ఎన్ని పార్టీలు డబ్బులిస్తే అందరితోనూ డబ్బులు తీసుకోవడం విచిత్రం. ఇదిలా ఉండగా ఈ సారి నియోజకవర్గంలో 2,600 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా వాటిని వినియోగించుకోవడానికి పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# రాప్తాడులో వైసిపిదే గెలుపు

- ఇది సర్వేలు చెబుతున్ననిజం
- రానున్న ఐదేళ్లలో చేపట్టబోయే అభివృద్ధిపై లోకల్ మేనిఫెస్టో విడుదల చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, మే 6 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు రెండోసారి వైఎస్ఆర్‌సిపిదే గెలుపు.. ఇది సర్వేలు చెబుతున్ననిజం అని ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, కొనసాగింపుగా రానున్న రోజుల్లో ఏయే పనులు చేస్తాన్నాం.. హామీలకు సంబంధించి లోకల్ మేనిఫెస్టోను సోమవారం అనంతపురంలో ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మతో కలిసి ఎమ్మెల్యే విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన 12 నిమిషాల వీడియోను విడుదల చేశారు. అలాగే 8 పేజీల బ్రౌచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత కంటే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి 23 శాతం ఓట్ల ఆధిక్యతతో మిగతా 4 లో...




## Format C-1
# Declaration about criminal cases

(for Candidate to Publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

| | | |
|---|---|---|
| Name and address of candidate | : | **KALAVA SRINIVASULU,S/o. K.BALA VENKATA SWAMY, D.No. 16-2-191/1, Nethaji Road, Rayadurg-515865 Ananthapuramu Dist., Andhra Pradesh.** |
| Name of political party | : | **Telugu Desam Party** |
| Name of Election | : | **Election to the Andhra Pradesh Legislative Assembly** |
| Name of Constituency | : | **148 - RAYADURG** |

I, **Kalava Srinivasulu**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl No. | Name of the Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 01 | Judicial First Class Magistrate, Rayadurgam | F.I.R.No.64/2024 of Bommanahal Police Station, dated 03-04-2024 | Not yet Numbered | Sec. 188, 341; R/w.34 I.P.C.On 02-04-2024 at 05.30 P.M. the accused has conducted rally near Unthakal Cross to Unthakal Village without permission there by violated M.C.C. Code in view of General Elections 2024 and obstruct the traffic. |
| 02 | Judicial First Class Magistrate, Rayadurgam | F.I.R.No. 175/2023 of Urban Police Station, Rayadurgam dated 08-10-2023 | Not yet Numbered | Sec. 188; 341; R/w.34 I.P.C.On 08-10-2023 at 11.30 A.M. the accused illegally conducted rally from TDP office to NTR Statue obstructed the traffic by wrongful restrained to the public transport and caused nuisance to the public peace and tranquility and conducted meeting without prior permission. |
| 03 | Judicial First Class Magistrate, Rayadurgam | F.I.R.No.167/2023 of Urban Police Station, Rayadurgam dated 28-09-2023 | Not yet Numbered | Sec. 188; 341; R/w.34 I.P.C.On 28-09-2023 at about 11.00 A.M. the accused illegally conducted rally from NTR Statue, Bellary Road to Vinayaka Circle and obstructed traffic by wrongful restrain to the public transport and cause nuisance to the public peace and tranquility and conducted meeting without prior permission. |
| 04 | Judicial First Class Magistrate, Anantapuramu | C.C.No.1077/2023 F.I.R. Dated 27-09-2023 | Summons of A1 to A38 pending call at request call on 29-05-2024 | Sec.188; 341 R/w.34 I.P.C.On 27-09-2023 at about 06.00 P.M. the accused gathered and conducted protest candle rally and raised slogans against the Government of Andhra Pradesh in the middle of the road in between Rudrampeta By-pass to Arts College, Anantapuramu and wrongfully restrained the public traffic. |
| 05 | Hon'ble Judicial First Class Magistrate, Rayadurgam | F.I.R.No.165/2023 of Urban Police Station, Rayadurgam dated 27-09-2023 | Not yet Numbered | Sec. 188, 341; R/w.34 I.P.C.On 27-09-2023 at 12.30 P.M. the accused illegally assembled in front of T.D.P. Office, Kanekal Road, Rayadurgam Town and conducted rally from T.D.P. office to Thai Petrol Bunk and obstruct the traffic by wrongful restrain to the public transport in conducting meeting in front of TDP office without prior Permission. |
| 06 | Judicial First Class Magistrate, Rayadurgam | F.I.R.No.157/2023 of Urban Police Station, Rayadurgam dated 16-09-2023 | Not yet Numbered | Sec. 143; 188; 341 R/w.34 I.P.C.On 16-09-2023 at 6.30 P.M. the accused illegally assembled and conducted candle rally from N.T.R. statue to Vinayaka Circle to convey solidarity for arrest of Sri.Nara Chandra Babu Naidu and obstructed the traffic by wrongful restrain and conducting meeting at Vinayaka Circle without permission. |
| 07 | Prl. Judicial First Class Magistrate, Anantapuramu | C.C.945/2023 F.I.R. dated 18-03-2023 | Case will be called on 16-05-2024 | Sec. 188; 341; R/w.34 I.P.C.On 18-03-2023 at about 11.00 P.M. the accused gathered in front of JNTU Main Gate protested dharna without taking any prior permission and caused traffic Jam. |
| 08 | Hon'ble Judicial First Class Magistrate, Rayadurgam | F.I.R.No. 330/2022 of Urban Police Station, Rayadurgam dated 27-11-2022 | Not yet Numbered | Sec. 188; 341; R/w.34 I.P.C.On 27-11-2022 at 11.45 A.M. the accused has tried to go to C.K.Palli and made dharna in front of Govt. Jr. College on Rayadurgam-Kanekal Road illegally gathered and obstructed the traffic and caused damage to the public peace and tranquility |
| 09 | Hon'ble Judicial First Class Magistrate, Anantapuramu | F.I.R.No.202/2022 of II Town Police Station, Anantapuramu dated 26-08-2022 | Not yet Numbered | Sec. 151 Cr.P.C.On 26-08-2022 at about 10.00 A.M. the accused gathered at Gandhi Statue Near Clock Tower, Anantapuramu and protest against the Government of Andhra Pradesh. |
| 10 | Hon'ble Judicial First Class Magistrate, Rayadurgam | F.I.R.No.525/2021 of Urban Police Station, Rayadurgam dated 07-12-2021 | Not yet Numbered | Sec.188; 341; R/w.34 I.P.C.On 07-12-2021 at about 01.30 P.M. the accused gathered in front of Community Health Center, on Vinayaka Circle - Lakshmi Bazar main Road, Rayadurgam by violating duly promulgated orders and obstructed the traffic by wrongful restrain to the Public Transport, there by caused damage to the public peace and tranquility. |
| 11 | II Special Magistrate Court, Anantapuramu. | C.C.No.1166/2021 F.I.R. dated 20-10-2021 | Summons to Accused | Sec.341; 188 R/w.34 I.P.C.On 20-10-2021 at about 10.30 A.M. the accused gathered on NH-44 Road at Ravi Petrol Bunk, Anantapuramu and wrongfully restrained the Public at NH-44 Road by putting old tires on the road and set on fire without any prior permission. |
| 12 | Hon'ble Judicial First Class Magistrate, Rayadurgam | F.I.R.No.201/2021 of Bommanahal Police Station dated 28-08-2021 | Not yet Numbered | Sec.151 of Cr.P.C.On 28-08-2021 at 11.00 A.M. the accused has conducted protest against Hike of Petrol, Diesel, Gas rates without observing Covid-19 protocol conducted padayatra there by cause and obstructed the traffic and caused nuisance to the public peace and tranquility and conducted meeting without prior permission. |
| 13 | Hon'ble Judicial First Class Magistrate, Rayadurgam | C.C.No.2/2024 on the file of Judicial First Class Magistrate, Rayadurg | For issue of Summons to the accused posted to 19-04-2024 | Sec.353; 506; R/w.34 I.P.C. and Sec.136 (2) of R.P. Act. On 14-03-2020 at about 05.40 P.M. the accused and 100 others came near MPDO Office and questioned the Asst. District Election Authority as to how he rejected the nomination of T.Hanumanthu and threatened him and demanded him to give explanation in writing. On the complaint of Municipal Commissioner the case registered against the accused. |
| 14 | Hon'ble Judicial First Class Magistrate, Rayadurgam | F.I.R.No.02/2020 of Urban Police Station, Rayadurgam dated 04-01-2020 | Not yet Numbered | Section 151 of Cr.P.C.On 04-01-2020 at about 11.00 A.M. the accused assembled unlawfully in front of Arya VysyaKalyanamantapam, Molakalmur Road, Rayadurg Town, and made Dharna and slogans against the Government of Andhra Pradesh. |
| 15 | Case Transferred to the Court of the Hon'ble Special Judge, Vijayawada | C.C.No.43/2018 on the file of Hon'ble Special Judge, Vijayawada | Issue Summons to the accused 26-04-2024 | Section 283 & 188 I.P.C. On 01-02-2009 the accused violated the Rules and Regulations and conducted Road show and addressed public meeting at Gandhi Chowk, Gooty from 6.00 P.M. onwards and caused nuisance. |

**B) Details about cases of conviction for criminal offences**

| Sl. No | Name of the Court and Date of order | Description of Offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 01 | STC No.570/2013Special Judicial First Class Magistrate for Railway/Guntakal convicted on 28-07-2016 | On 18-07-2010 about 5-40 p.m. 100 members came to Anantapuramu Railway Station and stopped Tr.No.6502 for a period of 20 minutes and violated the Rules and Regulations | Accused convicted and sentenced to pay fine Rs.300/- for the offence U/S.147 and Rs.200/- for the offence U/S.174 (A) of Railway Act. Accused A1 has paid the fine amount. |
| 02 | STC No.574/2013Special Judicial First Class Magistrate for Railway/Guntakal convicted on 28-07-2016 | On 28-07-2007 500 agitators entered in to Railway Platform of Anantapuramu and squatted on the railway track and detained the Tr.No.434 for a period of 38 minutes and thus violated the Rules and Regulations | Accused convicted and sentenced to pay fine Rs.300/- for the offence U/S.147 and Rs.200/- for the offence U/S.174 (A) of Railway Act. Accused A1 has paid the fine amount. |
| 03 | STC No.1014/2013Special Judicial First Class Magistrate for Railway/Guntakal convicted on 28-07-2016 | On 19-07-2010 about 12-00 noon more than 100 agitators came to Tadipatri Railway Station and squatting on the Railway Track and detained the TR.No.2163 Express Dadar - Chennai for a period of 20 minutes and violated the Rules and Regulations | Accused convicted and sentenced to pay fine Rs.500/- for the offence U/S.147 and Rs.500/- for the offence U/S.174 (A) of Railway Act. Accused A1 has paid the fine amount. |
| 04 | STC No.1492/2015Special Judicial First Class Magistrate for Railway/Guntakal convicted on 16-12-2016 | On 05-10-2013 about 11-20 a.m. 100 activists came to Anantapuram Railway Station and squatting on the Railway Track and violated the Rules and Regulations | Accused convicted and sentenced to pay fine Rs.500/- for the offence U/S.147 and Rs.200/- for the offence U/S.174 (A) of Railway Act. Accused A1 has paid the fine amount. |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

## మహిళలంతా టిడిపి వైపే..
### - ధర్మతేజ సమక్షంలో నాలుగు కుటుంబాలు చేరిక

కళ్యాణదుర్గం టౌన్, మే 6 ప్రభాతవార్త


టిడిపిలో చేరుతున్న మహిళలు

కళ్యాణదుర్గం మున్సి పాలిటీ ఎస్సీ కాలనీకి చెందిన నాగమణి, సరస్వ తి, హెచ్.సునీత, ఎ.సునీ త, వైసీపీ వీడి టిడిపిలోకి ధర్మతేజ సమక్షంలో పార్టీ లోకి చేరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ.. త్వరలోనే మనం రాబోతున్నామని సూపర్ సిక్స్ పథకాల ద్వారా ర్పతి మహిళకు నెలకు 1500, ఉచిత బస్సు ప్రయాణం కలిగిస్తుం దన్నారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

కంబదూరు, మే 6 ప్రభాతవార్త


పట్టుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

కర్ణాటక రాష్ట్రం వెఎన్ఎస్ కోట నుంచి ద్విచక్ర వాహనంపై అక్రమంగా ఏపిలోకి తరలిస్తున్న 432 టెట్రా పాకెట్ల కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు కంబదూరు ఎస్ఐ ఆంజినేయులు తెలిపారు. కంబదూరు మండలం ములకనూరు క్రాస్‌వద్ద వాహన తనిఖీ చేపడుతుండగా అక్రమంగా ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు పోలీసులుతెలిపారు. అదే గ్రామానికి చెందిన పూజారి తిమ్మరాజును అదుపులోకి తీసుకుని బైక్ సీజ్ చేయడంతోపాటు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కళ్యాణదుర్గం అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

కంబదూరు, మే 6 ప్రభాతవార్త


మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభివృద్ధి అమిలినేని సురేంద్రబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక అధ్యక్షులు టిపి. రామన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కంబదూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ.. నియోజకవర్గానికి ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు రావాలంటే అమిలినేని గెలవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని తెలిపారు. మళ్లీ మెగా డిఎస్సీ రావాలంటే టిడిపి గెలవాలన్సిన అవసరం ఎంతైనాఉందని తెలియజేశారు. కావున ప్రజలంతా సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు.

## రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా కొండాపురం ఎం.అనిల్‌చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, మే 6 ప్రభాతవార్త


ఎం.కొండాపురం అనిల్ చౌదరి

కళ్యాణదుర్గం మాజీ సర్పంచు ఎం.కొండాపురం అనిల్ చౌదరి సేవలను గుర్తించిన అదిష్టానం తెలుగుదేశం పార్టీ కేంద్రం కార్యాలయం అతనికి తెలుగుదేశం రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు లేఖను విడుదల చేశారు. పార్టీలో కష్టపడినందుకు తనకు సేవలను గుర్తించి తనకు ఇంత ఉన్నతమైన పదవిని అప్పజెప్పిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ ్చం నాయుడు, చంద్రబాబునాయుడు, యువ నాయకుడు నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపి తనకు అప్పచెప్పిన ఈ పదవికి ఎటువంటి మచ్చ లేకుండా తన కర్తవ నిర్భహిస్తానని పార్టీ ర్పతిష్టకై గెలుపుకై తవంతుగా కృషి చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఓటు హక్కు వినియోగించేందుకు సౌకర్యాన్ని కల్పించాలి

రాయదుర్గం, మే 06 ప్రభాతవార్త:


ఆర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉపాద్యాయ ఉద్యోగుల జేఏసి నాయకులు

ఎన్నికల సిబ్బంది అయిన ఉపాద్యాయ ఉద్యోగులకు బ్యాలెట్ ఓటు సౌకర్యాలు వెంటనే కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఉద్యోగ ఉపాద్యా య జేఏసీ నాయకులు లక్ష్మినా రాయణ, రామాంజి నేయులు, వెంకటరామిరెడ్డి కోరారు. సోమవారం ఆర్ఓ కరుణాకు మారికి వినతిపత్రం అందించా రు. ఈ సందర్బంగా ఉపాద్యా య ఉద్యోగ సంఘం నాయకు లు మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి ఓటు హక్కు విని యోగించేందుకు 7,8వ తేదీల్లో వెసులుబాటు ఇవ్వడంతో పారం 12స్వీకరించిన వెంటనే పోస్టల్‌బ్యాలెట్ సౌకర్యాన్నిఉద్యోగులకు ఉపాద్యా యులకు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల సిబ్బందికి ఇప్పటివరకు ఫారం 12 సమర్పించిన వారికి అవకాశం కల్పించి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంని ఈ నెల 7,8, వ తేదీల్లో అవకాశాన్ని కల్పించాలని వారు కోరారు. ఈ విషయంపై ఆర్ఓ కరుణాకుమారి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన పీడి వేణుగోపాల్‌రెడ్డి

రాయదుర్గం రూరల్, మే 06 ప్రభాతవార్త:


తనిఖీ చేస్తున్న పీడి వేణుగోపాల్‌రెడ్డి..

మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం మండలంలోని కెంచానపల్లి, ఆవులదట్లల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పీడీ వేణుగోపాల్‌రెడ్డి తనిఖీలు చేపట్టారు. అనంతరం కూలీలతో ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వేతనం రూ.272 నుండి రూ.300కు పెంచిందన్నారు. పనులను నాణ్యతగా చేస్తే రూ.300దాక నగదు చేతికి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అదే విధంగా ఎండలు ఎక్కువగా ఉంటడంతో కూలీలు ఉదయాన్నే పనికి వచ్చి ఎండ పెరిగేలోగా ఇంట్లోకి చేరుకోవాలని ఆయన సూచించారు. కూలీలకు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోజుకు మండలంలో 5వేల మంది కూలీలు వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. పనులు కల్పిస్తూ పనులపై పర్యవేక్షణతో పాటు కూలీలకు ఖాతాలో నగదు జమ అయ్యేలా చూడాలన్నారు. పనులు చేసిన కూలీలు వేతనం రాలేదని అధికారులకు ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏపిడి అయేషా, ఏపీఓ దేవరాజ్, టెక్నికల్ అసిస్టెంట్లు , పీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

## కొట్నూరులో అన్నదానం

హిందూపురం టౌన్, మే 6 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ ఒకటవవార్డు కొట్నూరుకు చెందిన సురేష్ సతీమణి మంజుల 41వ జయంతి సందర్భంగా గ్రామంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి అన్నదానం చేశారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## 8న ఉరవకొండలో జయహో మాదిగ ఆత్మీయ సభ

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త

ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 8వ తేదీన బుధవారం పట్టణంలోని గాంధీ హరిజన హాస్టల్‌లో ఉదయం 10 గంటలకు జయహోమాదిగ మాదిగలఆత్మీయసభ నిర్వహిస్తున్నట్లు ఆహ్వాని తులు లత్తవరం చంద్రశేఖర్, సోమశేఖర్, ఎల్లప్ప, గుడిసెల రాజేష్, సాకే బి.రమేష్, మీనుగ మధు, మోపిడి వన్నూరుస్వామి, ఉరవకొండ క్రిష్ణ, ఆమిద్యాల నారాయణస్వామి, వ్యాసాపురంరంగయ్య తెలిపారు. సోమవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఆత్మీయ సభకు ఎంఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు వై.కె.విశ్వనాథ్, ఎంఆర్‌పీఎస్ మాజీ నాయకులు సరస్వతమ్మ, రాష్ట్ర నాయకులు సమ్రాట్ మధు మాదిగ, జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ తదితరులు ముఖ్య అతిధులుగా హాజరవుతారన్నారు. నియోజకవర్గంలో మాదిగలు భారీ ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

03ATP06_03ATP06.qxd 06-05-2024 PM 11:07 Page 1



**Format C-1**
**Declaration about criminal cases**
(for Candidate to Publish in Newspapers, TV)
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011
(Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **S.SAVITHA, DOOR NO: 1-236-9-1, VAJRALAPETA, PENUKONDA, SRI SATHYA SAI DIST.**
Name of political party : **Telugu Desam Party**
Name of Election : **General Elections-2024 for Andhra Pradesh State Legislative Assembly**
Name of Constituency : **158-Penukonda**

I S.Savitha, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl No. | Name of the Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Not Applicable | FIR No. 213/2023, Dated: 07/11/2023 of Penukonda Police Station. | The said case is closed per RTI Information obtained from S.P, Sri Satya Sai District. | 151 Cr.P.C, andPrevention of committing any cognizable offence. |
| 2 | Not Applicable | FIR No. 204/2023, Dated:23/10/2 023,of Penukonda Police Station. | The said case is closed as per RTI Information obtained from S.P, Sri Satya Sai District. | 151 Cr.P.C, andPrevention of committing any cognizable offence. |
| 3 | J.F.C.M Court Kadiri. | FIR No. 247/2023, Dated: 19/09/2023 of Kadiri Town Police Station | Charge Sheet not Filed. | 188, 341 r/w 34 IPC, Alleged-Unlawful assembly, obstruction of regular Traffic, Public Peace and tranquility and conducting rally without permission. |
| 4 | Not Applicable | FIR No. 181/2023, Dated: 11/09/2023 of Penukonda Police Station | As per the RTI Information obtained from SP, Sri Satya Sai District the said case was registered u/s 151 Cr.P.C and same is closed | 188, 341 r/w 34 IPC, Alleged-Unlawful assembly, obstruction of regular Traffic, Public Peace and tranquility and conducting rally without permission |
| 5 | Not Applicable | FIR No. 180/2023, Dated: 11/09/2023, of Penukonda Police Station | The said case is closed as per RTI Information received from S.P, Sri Satya Sai District. | 151 Cr.P.C, Prevention of committing any cognizable offence. |
| 6 | Not Applicable | FIR No. 179/2023, Dated: 10/09/2023, Penukonda Police Station | The said case is closed as per RTI Information obtained from SP, Sri Satya Sai District. | 151 Cr.P.C, Prevention of committing any cognizable offence. |
| 7 | Not Applicable | FIR No. 177/2023, Dated: 09/09/2023,of Penukonda Police Station | The said case is closed as per RTI Information obtained from S.P, Sri Satya Sai District. | 151 Cr.P.C, Prevention of committing any cognizable offence. |
| 8 | Not Applicable | FIR No. 132/2023, Dated: 05/08/2023 of Penukonda Police Station | The said case is closed as per RTI Information obtained from S.P, Sri Satya Sai District. | 151 Cr.P.C, Prevention of committing any cognizable offence. |
| 9 | J.F.C.M Dharmavaram | FIR No. 09/2023, Dated: 21/01/2023 of Ramagiri Police Station | Charge Sheet not Filed. | 151 Cr.P.C, Prevention of committing any cognizable offence |
| 10 | ACB Court Banglore. | FIR No: RC0372022A 0015 of year 2022, Dated: 28/10/2022 ACB Banglore Police Station | Charge Sheet not filed. | 120B IPC Section 7,8&12 under PC ACT-1988 (as Amended in 2018) Conspiracy obtaining undue advantage by public servant, private person giving undue advantage to public servant, abetment of offences Case registered against Proprietor Mr.C Venkateswara Rao M/s Lakshmi Venkateshwara Constructions in which I am a partner. |
| 11 | J.F.C.M Hindupur | FIR No:162/2022, Dated: 19/09/2022 of Lepakshi Police Station | Charge Sheet not filed. | 151 Cr.P.C, Prevention of committing any cognizable offence. |
| 12 | Addl. Judicial First Class Magistrate Court, Penukonda | C.C.No. 748/2023 on the file of Hon'ble Addl. Judicial First Class Magistrate Court,Penukonda in Cr.No:48/2022, Dated: 29/03/2022 of Roddam Police Station. | Charges have not Framed. | 341,353,506 r/w 34 IPC, Criminal Causing obstruction of public servant while discharging his duties and wrongful restraint |
| 13 | J.F.C.M Penukonda | FIR No. 305/2021, Dated: 20/11/2021of Penukonda Police Station | Charge Sheet not Filed | 143, 341,188 r/w 149 IPC, UnLawful gathering, violating the orders A.P 30 Police Act and burning effigy of Hon'ble Chief Minister of A.P. |
| 14 | J.F.C.M Penukonda | FIR No. 64/2019, Dated: 30/08/2019 of KIA Police Station | Charge Sheet Filed and Hon'ble Court Not Yet Taken on File. J.F.C.M Penukonda. | 109, 379, 411 r/w 34 IPC, Alleged that illegal transportation of Gravel |
| 15 | J.F.C.M Penukonda | C.C.No. 57/2018 on the file of Hon'ble Prl.Judicial First Class Magisatrate Court, Penukonda in Cr.No: 46/2017, Dated: 11/04/2017 of Penukonda Police Station | Posted for Arguments | 354,506 IPC, Assault or Criminal Force with intent to outrage modesty of a Women |
| 16 | II Additional Judicial first class magistrate (Mobile court) Anantapuramu | DVC no 51/2012 Dated: 03-10-2012. | Posted for Arguments | Section 12 of Domestic Violence Act. Alleged to have committed Domestic Violence. |
| 17 | Prl.Judicial Magistrate First class Penukonda. | C.C No. 505/2012 in Cr.No:37/2010 Dated: 28/03/2010of Penukonda Police Station | Posted for Trail | 182,468,471,465, 420, 506,109 r/w 34 IPC, Alleged that candidate and others committed forgery, cheating etc., where in Hon'ble Court taken congnigence under sections 420 & 506 r/w IPC |

**B) Details about cases of conviction for criminal offences**

| Sl. No | Name of the Court and Date of order | Description of Offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- S.Savitha**
**for Andhra Pradesh State Legislative Assembly,**
**158 - Penukonda**

## దేశంలోని ఏ రాష్ట్రానికి లేని తొందర నీకెందుకు జగన్

**- భూములు కాజేసేందుకు ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్ వాడుకుంటారా - ఇప్పటికే మీ నాయకులు భూ దందాలు రాష్ట్రంలో మితిమీరాయి - భూ మాఫియాను అడ్డుకోవాలి.. దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**

అనంతపురం అర్బన్, మే 6 ప్రభాతవార్త

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా రాష్ట్రంలో ప్రజల భూములకు సీఎం జగన్‌రెడ్డి ఎ సరు పెట్టారని అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల బూములను కాజేసేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చారని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చట్టం చేయకముందే ఇక్కడే చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇప్పటి వరకు బిజెపి రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ లాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయలేదన్నారు. 2023 అక్టోబర్ 31 నుంచే అమల్లోకి తీసుకొచ్చినా.. ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటూ నాటకాలు ఆడుతు న్నారన్నారు. కోర్టుల రక్షణను తొలగించ డానికే రెవెన్యూ అధికారులకు సివిల్ క ఓర్టుల అధికారాల్ని కట్టబెడుతూ లాండ్‌టైటిల్లింగ్ చట్టం తెచ్చారన్నారు ఇది న్యాయ వ్యవస్థ పరిధి తగ్గించే చర్య అన్నారు. ఇప్పటికైనా వైఎస్ఆర్‌సిపి ఎమెల్యేలు ఎక్కడక్కడ భూ కబ్జాలకు పాల్ప డుతూ.. ఒక మాఫియా తయా రైందన్నారు. ఇప్పుడు ఏకంగా చట్టం తీసు కొచ్చి.. తమకు అను కూలంగా మార్చుకునే ప్రయ త్నం చేస్తున్నారని మండి పడ్డా రు. జగన్ రెడ్డికి ఓటు వేయ డమంటే మన భూ హక్కుల్ని మన ఆస్తి హక్కులపై అధికా రాన్ని పూర్తిగా వైకాపా నాయకులకు కట్టబెట్టినట్లే అవుతుం దని దగ్గుపాటి మండి పడ్డారు. ప్రజలంతా దీనిపై జాగ్రత్తగా ఉండాలని దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ పత్రిక సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దగ్గుపాటి ప్రసాద్

## వికలాంగురాలిపై అత్యాచారం చేసిన నింధతులను అరెస్టు చేయాలి

**- విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్**

అనంతపురం న్యూటౌన్, మే 6 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలానికి చెందిన మానసిక వికలాం గురాలు ఒంటరిగా ఉన్న విషయం గమ నించి కొంత మంది వికలాంగురాలిపై విచక్షణ రహితంగా అత్యాచారం చేసి అక్కడి నుంచి ఆ దుండగులు పారిపో వడం జరిగిందని, అటువాంటి మానవ మృగాలను తక్షణ మే పోలీసులు గుర్తించి వారిని అరెస్టు చేసి, వికలాంగుల యాక్ట్‌తోపాటు ఫోక్సో కేసు నమోదు చేసి నింధితులను కఠినంగా శిక్షించాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశ్యారు. అలాగే బాధ తురాలికి, ఆమె తల్లిదండ్రులకు రక్షణ కల్పించి, అత్యాచార యత్నానికి పాల్ప డిన నింధజతులు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని, లేదంటే సంబంధిత పోలీస్ స్టేషన్ ముందు బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.



పెద్దన్న

## 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ఆహ్వానం

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 6 ప్రభాతవార్త

10వతరగతి ఫలితాల్లో 550 మార్కులుపైగా సాధించిన బలిజ విద్యార్థినీ, విద్యార్థులకు మే 25వతేదీన ప్రతిభా పురస్కారాలు అందచేయనున్నట్లు రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు మున్నానగర్ శంకరయ్య తెలిపారు. అనంతపురం ఉమ్మడి జిల్లా లో 10వతరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 550 మార్కు లుపైగా సాధించిన బలిజ విద్యార్థులకు ఈ ప్రతిభా పురస్కారాలు అందచే స్తామని ఇందుకోసం విద్యార్థులు టిసి లేదా కుల ధృవీకరణ పత్రాలు, మార్కుల జాబితా, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్‌ఫోటోలు సంఘం కార్యాలయంలో నేరుగా కానీ పోస్టు ద్వారా గాని మే 24వతేదీలోపు అందచే యాలని ఆయన సూచించారు. మరిన్న వివరాలకు 9550616003, 9866419693, 9247792567, 9490180177కు సంప్రదించాలని ఆయన తెలియచేశారు.



మాట్లాడుతున్న శంకరయ్య

## 9 లోపు ఇంటర్ విద్యార్థులు అడ్మిషన్లను కన్‌ఫామ్ చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, మే 6 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకులాలు/ అంబేద్కర్ గురుకులాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం తరగతి ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థుల నుండి వారు పొందిన మార్కుల, సీట్ల సంఖ్యను బట్టి అడ్మిషన్ సెలక్షన్ లిస్ట్‌ను గుంటూరులోని తాడేప్లిలో ఉన్న హెడ్ ఆఫీస్ వారు విడుదల చేసినట్లు డా. బిఆర్. అంబేద్కర్ గురుకులాల ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎ. మురళీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లాలోని 720 సీట్ల కోసం 720 మంది విద్యార్థులు, శ్రీ సత్యసాయి జిల్లాలోని 400 సీట్ల కోసం 400 మంది విద్యార్థులను ఎంపిక చేశారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం ఎంపిక అయిన వారికి అప్లికేషన్ దరఖాస్తు సమయంలో ఇచ్చిన మొబైల్ నెంబర్‌లకు సమాచారము అందించామని తెలిపారు. అయా గురుకులాల ప్రిన్సిపాల్స్‌ను సందర్శించి అడ్మిషన్‌కు కావలసిన డాక్యుమెంట్‌లతో ఈ నెల 9 లోపు అడ్మిషన్‌ను కంఫర్మ్ చేసుకో వలసిందిగా తెలిపారు.

## సాయిట్రస్ట్ ద్వారా ఎల్‌వి ప్రసాద్ ఐ ఆసుపత్రికి నేత్రదానం

అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 6 ప్రభాతవార్త

అనంతపురం మారుతినగర్‌లో నివసిస్తున్న జొన్నలగడ్డ జగదీష్ మాతృమూర్తి జొన్నలగడ్డ నాగర త్న మ్మ (75) అనారోగ్యంతో మృ తి చెందారు. విషయం తెలుసుకున్న సాయి ట్రస్ట్ సిబ్బంది మృతురాలి కుటుంబ సభ్యులను సంప్రదించి నేత్ర దాన ంపై అవ గాహన కల్పించారు. అనంతరం సాయి ట్రస్ట్ ద్వారా ఎల్‌వి ప్రసాద్ ఐ ఆసుపత్రికి నేత్రదానం చేశారు. ఇందులో భాగంగా ఎల్‌వి ప్రసాద్ ఐ ఆసు పత్రికి చెందిన ఆప్తమాలిక్ అసిస్టెంట్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రెండు నేత్రాలను సేకరించారు. అనంతరంనమృతురాలి కుటుంబసభ్యులకు ప్రశం సాపత్రాన్ని అందచేశారు. విషయం తెలుసుకున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, చంద్ర మహేష్‌లు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణనాయక్, తదితరులు పాల్గొన్నారు.



నేత్రాలను అందచేస్తున్న దృశ్యం

